# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

సోమవారం

6.04.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190

## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,

ఆర్థిక,సామాజిక,సాహిత్య

వ్యాసాలతోపాటు

ఇతర వార్తల కవరేజీ

సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190

9618616110




## మానసాని కృష్ణా రెడ్డి

### వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల

ప్రధాన సంపాదకులు




**Manasani Krishna Reddy**

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం కవనేంట్ చర్చ్ లో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రం లో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. చర్చి పాస్టర్ ఇరుగు సంసోను మాట్లాడుతూ బైబిల్ గ్రంథం బోధించినట్లు యేసు క్రీస్తు మరణించి తిరిగి లేచాడని, యేసుక్రీస్తు ను మరణము కూడా బంధించి ఉంచుట అసాధ్యమన్నారు. యేసు పునరుత్థానమును జీవమును నేనే అని బోధించాడు కాబట్టి ఆయన యందు ఉన్నవారు ప్రేమ కనికరము దయ కలిగి చేతనైన మటుకు ఇతరులకు సహాయం చేయునట్లుగా ఉండాలని ఎలాంటి విద్వేషాలకు వెళ్లకూడదని బోధించారు. ఈ కార్యక్రమంలో దేవదాసు, లింగ చారి, జాన్, దుర్గ ప్రసాద్, ఉమేష్, మేరీ ఆమెన్, ప్రభుదాస్, యాదమ్మ, పద్మమ్మ, రమేష్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునికి సన్మానం



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఇటీవల తిరుమలగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తునికి పాటి రాంబాబును జనసేన పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, ఇలాగే మరెన్నో పదవులు పొందాలన్నారు. ఆర్యవైశ్య సంఘం తరపున సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గతంలో వాసవి క్లబ్ ద్వారా మీరు అందించిన సహాయసహకారాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు గిలకత్తుల వెంకన్న గౌడ్, గంట లక్ష్మణ్, కార్పటి విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవిరన్‌ను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్లో 13 వ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు కందుకూరి పరుశరాములు స్వప్న కుమారుడు అవిరన్ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరైన తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి చిన్నారి అవిరన్ ను ఆశీర్వదించి నిండునూరేళ్ళు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ ఏమోజు గోవిందమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరోత్తమ్ రెడ్డి, రవీందర్, ఎండి షకీల్ పాషా, జైచందర్, బాబు, మధు, శంకర్,నరేష్ హాజరైనారు.

# చిరు వ్యాపారులకు నీడ..గొడుగుల పంపిణీ

## 50 60 సంవత్సరాలు పైబడిన మహిళలకే ఇప్పటివరకు చేసిన వితరణ కోటి రూపాయలు పైబడి లబ్ధిదారులు 1,80,000 మంది మీకోసం మేమున్నాం సహాయక కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ వెల్లడి



వాస్తవం : చర్ల

కాసేపు ఎండలో బైటకి వెళ్లాలంటేనే అల్లాడిపోతాం, అలాంటిది రోజంతా ఎండలో మాడిపోయే నిరాశ్రయులు, నిరుపేద చిరు వ్యాపారుల పరిస్థితి ఎలా ఉంటుందో తలచుకుంటేనే భయమేస్తుంది. మండే ఎండలకు వడదెబ్బకి పండుటాకుల్లా రాలిపోతుంటారు అభాగ్యులు. వేసవి ఎండల్లో అవస్థలు పడుతూ చిరు వ్యాపారాలు చేసుకుంటున్న, 50 60 సంవత్సరాలు పైబడిన మహిళలు. అలాంటి నిరుపేదలకు గొడగులు ఇచ్చి వారికో నీడ చూపించారు మీకోసం మేమున్నాం సహాయక కమిటీ సంస్థ ప్రతినిధులు.ఆదివారం మండల కేంద్రం లో ప్రతీవారం జరిగే ఆదివారం సంతలో చిరు వ్యాపారులు,వీధి వ్యాపారస్తులు ఎండ తాపానికి విలవిలాడిపోవడం నిలువ నీడకు కూడా నోచుకోకపోవడం కడు సోచనీయం. ఈ విషయం సంతలో మీకోసం మేమున్నాం టీం సభ్యుల దృష్టికి వచ్చిన వెంటనే, దీనికి పరిష్కారంగా 50 – 60 సంవత్సరములు నిండిన మహిళా వ్యాపారులకు 7 అడుగుల వెడల్పు ఉన్న నీడ,గొడుగులను ఉచిత పంపిణీ చేద్దామనే ఉద్దేశంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, ఒక్కో గొడుగుకు – 700/- రూ చొప్పున వితరణలు సేకరించి రెండవ విడతగా తెప్పించిన 12 గొడుగులను ఆదివారం రోజున లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా చర్ల మండల ప్రజలకు విస్తృత సేవలు అందించడంలో సంస్థ ముందు వరుసలో పయనిస్తుందనీ, సుమారు 1 కోటి రూపాయల వితరణలను సేకరించి – సుమారు 1,80,000 మంది లబ్ధిదారులకు సేవలందేలా కార్యక్రమాలు చేసామనీ, ప్రస్తుతం సంతలో వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరేలా ఈ నీడ గొడుగులను పంపిణీ చేస్తూన్నామని తెలిపారు. అలాగే మిగిలిన వ్యాపారులకు కూడా రాబోవు సంతలో ఈ గొడుగులను ఉచిత పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి సేవా కార్యక్రమానికి వెన్నంటి నడిపిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, చింతా రామ్మోహన్ మాష్టారు, బీవీ ప్రసాద్, అభిషిక్తుని ప్రేం కుమార్, చింతలపాటి అశోక్, కొమ్మినేని నాగేశ్వరరావు, దొడ్డి తాతారావు, కుప్పాల సౌజన్య , రేగళ్ల సుధాకర్, బేతా సతీష్, కుంట సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీ సంక్షేమ సంఘం ముప్కాల్ మండల అధ్యక్షులుగా నిమ్మ మయూర్

## నియామక పత్రం అందుకుంటున్న మయూర్



వాస్తవం : ముప్కాల్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ముప్కాల్ మండల అధ్యక్షులుగా నిమ్మ మయూర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజు ఉదయం నియామక పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మ మయూర్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ దిశగా అడుగులు వేస్తూ తనవంతు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రమణ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, బీసీ సంక్షేమ మండల నాయకులు చిల్క దినేష్, శ్రీనివాస్ గౌడ్, దాసరి నర్సింగ్ దాస్, సుఖిదాస్ తదితరులు పాల్గొన్నారు..

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



వాస్తవం : దౌల్తాబాద్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశే ఖర్ రావు (కేసీఆర్) ప్రారంభించిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకం నిరుపేదలకు వరంగా మారిందని సర్పంచ్ పంజా స్వామి అన్నారు.ఆదివారం దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన తోట భాగ్యలక్ష్మికి రూ.22 వేలు, పంజా కిష్టయ్యకు రూ.18 వేలు, పాశం బాలరాజ్‌కు రూ.24 వేలు, కొత్త జ్యోతికి రూ.16 వేలు, పంజా వెంకట్ రాములకు రూ.17 వేలు, మాణిక్య రెడ్డి (పోతాన్‌పల్లి)కు రూ.14,500, బిక్షపతి (శేరిపల్లి)కు రూ.60 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు పెద్ద అండగా నిలుస్తోందన్నారు. కేసీఆర్ దూరదృష్టితో తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా ఆదరణ పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని తెలిపారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో ఈ చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్, పాశం యేసు, కొలువురు కనుకరెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, పంజా సత్యపాల్, డి. రాజు, పాశం కనకయ్య, పంజా మల్లేశం, పోతుగంటి కనకా రెడ్డి, తోట రవి, దాసరి బాలయ్య, కె. శ్రావణ్ కుమార్ రెడ్డి, పి. కరుణాకర్, పంజా ప్రశాంత్, గిరిపల్లి నవీన్, పోతుగంటి బుచ్చిరెడ్డి, తోట మంజుల, గొల్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## దళిత సాధికారతకు ఆయన కృషి చిరస్మరణీయం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జోగుల సంపత్



వాస్తవం : వర్ధన్నపేట

భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత పులి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ?మాజీ పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, సర్పంచ్ బేతి సాంబయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అనేకం అని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా దళితుల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ పోరాడిన తీరు ఆదర్శనీయమని వారు దేశ రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా ఆయన చూపిన చొరవ వల్ల దేశం ఆహార స్వయంసమృద్ధిని సాధించిందని, హరిత విప్లవంలో ఆయన పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. నేటి యువత జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు.కాదని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాజిక న్యాయానికి నిలువుటద్దమని ఆయన వేసిన పునాదులే నేడు దళిత, గిరిజన వర్గాల రాజకీయ ఎదుగుదలకు మార్గదర్శకాలుగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుల్ల కుమారస్వామి, యువజన సంఘం అధ్యక్షుడు జోగుల సంపత్,వార్డు సభ్యులు తాండ్ర మైభా రాజేందర్,తుల్లా శైలజ అనిల్,అందే వసంత కృష్ణమూర్తి యువజన సంఘం సభ్యులు మల్లెపాక రాకేష్,తాండ్ర హరీష్,చిన్నపెల్లి శ్రీకాంత్,కుల పెద్దలు మల్లెపాక ఐలయ్య,తాండ్ర స్వామి,ఎల్లయ్య, దుప్పెల్లి పోషయ్య,బాబు,తాండ్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి విఇంగ్లీష్ మీడియం వార్షికోత్సవం




వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఈ రోజు ఎస్ జి వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యజమాన్యం అధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం సమావేశం నిర్వాహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు అభిమానులు హాజరై పిల్లలు చేసిన వివిధ కార్యక్రమలను తిలకించారు.ఎస్ జి వి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లా సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎ.రమేష్, సి హెచ్ మధుకర్, లు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు



## గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో

వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో డా.బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఉత్సవాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు.అదేవిధంగా మండలంలోని రెంజర్ల, నాగంపేట్, వేంపల్లి, కొత్తపల్లి, వెంచిర్యాల తదితర గ్రామాల్లో మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ట మహేష్, సెక్రటరీ ప్రదీప్, కోశాధికారి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, దళిత సంఘాల ప్రతినిధులు టి.సాయన్న, గద్దల గంగారాం పాల్గొన్నారు..

# ఈ దారి చేర్చేది గమ్యానికా..

# లేదా యమపురికా.?

## 50 గ్రామాల ప్రజల దారి గోసపై స్పెషల్ రిపోర్ట్



వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమగూడెం నుంచి దేవపూర్ కి వెళ్లే ప్రధాన రహదారి గత కొన్ని ఏళ్లుగా భారీ నుంచి అతి భారీ వాహనాల తాకిడితో రోడ్ల మీద ఉన్న డాంబర్ మొత్తం పోయి,కాంకర రాళ్లు బయటకు వచ్చి పెద్ద- పెద్ద గుంతలు ఏర్పడి విపరీతమైన దుమ్ముతో ఈ దారి గమ్యాన్నికా లేదా యమపురిక అన్నట్టు తయారయింది, ఈ రోడ్డు ద్వారా వెళ్లడం వలన తమ వాహనాల కట్టలు విరిగి వాహనాలు ఆగిపోయి తమకు ఆర్థిక నష్టాన్ని కలుగజేస్తున్నాయని భారీ వాహనదారులు వాపోతున్నారు, ఇక ద్విచక్ర వాహనదారుల పరిస్థితి అయితే వర్ణనాతీతం, వర్షాకాలంలో నీరు గుంతల్లో నిండి ఉండడం వలన ఏ గుంత ఎక్కడ ఉందో తెలియక ఆ గుంతల్లో పడి కాళ్ళు చేతులు విరగొట్టుకొని ఆసుపత్రిపాలై, శారీరకంగా ఆర్థికంగా నష్టపోయిన సందర్భాలు కోకొల్లలు. గర్భిణీ స్త్రీల పరిస్థితి అయితే మరీ దయానియంగామారింది. ఈ దారి నుంచి ప్రయాణం అంటేనే భయంతో వణికిపోతున్నారు. వందల గ్రామాలున్న ఉన్న కాసిపేట మండలంలోని ప్రజలందరూ అనునిత్యం ఈ రోడ్డు ద్వారానే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది, ఇంత రవాణా ఉన్న ఈ రోడ్డు ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు కనపడకపోవడం విడ్డూరంగా ఉందని కాసిపేట మండల ప్రజలు ప్రయాణికులు వారి బాధని వెళ్ళబుచ్చుతున్నారు, ప్రజా ప్రభుత్వం అని అనునిత్యం ప్రజల పక్షంగా ఉంటారని చెప్పున్న ఈ ప్రభుత్వంలో కాకుండా ఈ అభివృద్ధి పనులు మరే ప్రభుత్వం లో జరుగుతాయని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించాలని అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని వ్యవసాయ విశ్వావిద్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించిన నేతలు.సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రావ్ చిరస్థాయిగా నిలుస్తారనీ మాట్లాడిన నాయకులు.దేశనిర్మాణంలో,వ్యవసాయ,కార్మిక రంగాల్లో అభివృద్ధి అయన సేవలు చిరస్మరణీయమని కొనియాడిన లీడర్లు.అనగారిన వర్గాలకు విద్య ఉపాధి రాజకీయ హక్కులను కల్పించడంలో జగ్జీవన్ రావ్ పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్న నాయకులు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు పలువురు యువకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ ప్రజా పాలన లక్ష్యం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీబిప్రవీణ్ టోనీ




వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో సీఎం సహాయ నిధి నుండి లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరిగింది.గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ తోని గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి ఫిషర్ కమిటీ నాయకులు చెన్నమనేని ప్రశాంత్ చేతుల మీదుగా సుమారు ఒక లక్ష ఇరువై వేల రూపాయల చెక్కులను ఐదు మంది లబ్ధిదారులకు అందివ్వడం జరిగింది. ఆపత్కాలంలో వైద్య ఖర్చుల కోసం అండగా ఉండాలని ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం జరిగింది.లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, నాయకులు లింగాల భూపతి నేరెళ్ల నరసింహ గౌడ్, సర్పంచ్ సాగర్ గౌడ్,డైరెక్టర్ ఆరేపల్లి బాలు, మునిగల రాజు, హారిక రెడ్డి, ప్రశాంత్ చందు, వెంకన్న, మైపాల్,ప్రభుదాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## సామాజిక న్యాయ యోధుడికి నివాళులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతికి శ్రద్ధాంజలి జై భీమ్ ప్రెసిడెంట్ బుడిగె మహేష్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన భరతమాత ముద్దుబిడ్డ, రాజ్యాంగ పరిషత్ సభ్యుడు, సామాజిక న్యాయం కోసం సమాజంలో చైతన్యాన్ని నింపిన చైతన్యశీలి, భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నీ ములుగు మండల కేంద్రంలో జై భీమ్ ప్రెసిడెంట్ బుడిగె మహేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుడిగె మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని ఆయన కోట్లాది దళిత బహుజన ప్రజలకు ఆశాజ్యోతి అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహానేత జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్ లో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం గళమెత్తిన ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా దేశ అభివృద్ధికి విశేష సేవలందించిన ఆయన ఆదర్శాలను అనుసరించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రామ సర్పంచ్ తీగుళ్ల కనకరాజు, ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా రాజీవ్ సంఘటన్ పంచాయతీ అధ్యక్షులు కడపల నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాడి శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు తోడేటి రవీందర్, తూర్పుంటి లక్ష్మణ్, బుజ్జికింది శ్రీనివాస్, లింగ శ్రీకాంత్, గంగలమైన నాగేష్, అశ్వద్ధామ, జాలిగామ దశరథ, గొండ్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొండు నరసింహులు, ములుగు గ్రామ అధ్యక్షుడు లకడమైన రమేష్, తూర్పుంటి రాజు, తోడేటి చంద్రయ్య, జై భీమ్ ఉపాధ్యక్షుడు సుతారి మహంకాళి, పొట్టి వేణు, తోడేటి మహేష్, తాడెం మహేష్, ములుగు గ్రామ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఎస్సీ వాడకట్ల పెద్దమనుషులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగ్జీవన్ రామ్ అందించిన సేవలు దేశానికి చిరస్మరణీయం



వాస్తవం : దౌల్తాబాద్

బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమైె ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పుర్రె నర్సింలు, అంగడి జలంధర్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అలాగే ఆయన ఆశయాలను సాకారం చేసేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కర్ణాకర్, మల్లేశం, శ్రీనివాస్, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పునర్విభజనలో కొండగట్టు అసెంబ్లీ

## జగిత్యాల పార్లమెంట్‌ను ఏర్పాటు సాధించుకుందాం



వాస్తవం : మల్యాల

జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోఆదివారం కొండగట్టు అసెంబ్లీ,,జగిత్యాల పార్లమెంటు ఏర్పాటు కొరకు అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించి కొండగట్టు నియోజకవర్గాన్ని, అట్లాగే జగిత్యాల పార్లమెంట్ ను సాధించుకుందామని ఆదివారం జగిత్యాల జిల్లా మల్యాల లోని కె ఎన్ జి ఫంక్షన్ హాల్లో అఖిల పక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ,ఈ సందర్భంగా నాయకులు ఐల్నేని సాగర్ రావు మాట్లాడు తూ ఈనెల 13 ఏప్రిల్ సోమవారం రోజున జగిత్యాల లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో పునర్విభజనలో కొండగట్టు నియోజవర్గం ,జగిత్యాల పార్లమెంట్ ఏర్పాటు కొరకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు, ప్రజా ప్రతిని ధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అందరూ కొండగట్టు అసెంబ్లీ , జగిత్యాల పార్లమెంట్ ఎజెండా గా కార్యచరణ రూపొందించి ఉద్యమించాలన్నారు. కొండగట్టు నియోజకవర్గ ను ఏర్పాటు చేయడం అవకాశం ఉందన్నారు. కొండగట్టు అసెంబ్లీ సాధన కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులను కేంద్ర, రాష్ట్ర మంత్రులను అధికారులను కలిసి కొండగట్టు నియోజకవర్గం, జగిత్యాల పార్లమెంట్ అవశ్యకతను వివరించాలని కోరారు. దీనికి అందరూ ముందుకు రావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు ఐల్నేని సాగర్ రావు, బింగి వేణు గాజుల మల్లేశం సర్పంచులు మంగళాభరణం మౌర్య, తిరుపతి, మల్లేశం, మాజీ సర్పంచులు , మహిపాల్ రెడ్డి, బద్దం తిరుపతి ,నల్లపు మల్లేశం, గాండ్ల వేణు, మధుసూదన్ రావు, గాండ్ల వేణు, ముత్యంపేట ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి,జనగాం శ్రీనివాస్, నల్లపు మల్లేశం, బొబ్బిలి వెంకట స్వామి ,యాదవ్, తిరుమలేష్ మల్లేశం, గడ్డం మల్లారెడ్డి ,బద్దం తిరుపతిరెడ్డి, ముత్యం రెడ్డి, బోడ గోవర్ధన్ ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు మైనింగ్ శాఖ మంత్రి వివేక వెంకట్ స్వామి దిష్టిబొమ్మదగ్ధం చేసిన బిఆర్ఎస్ వీ.నాయకులు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

గురుకులాల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యల నేపథ్యంలో చెన్నూరు పట్టణంలో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీ ఆర్ ఎస్ వీ నాయకులు...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన ప్రభుత్వం...చెన్నూరు పట్టణంలో విద్యార్థి ఆత్మహత్య నేపథ్యంలో నిన్న మినిస్టర్ కనీసం హాస్టల్ ను సందర్శించకపోవడం శోచనీయం అన్నారు.మినిస్టర్ వివేక్ కు విద్యార్థులు చనిపోతున్నా కానీ పదవులే ముఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్న మంత్రి అని తీవ్రంగా విమర్శించిన బీ ఆర్ ఎస్ వీ నాయకులు..ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేసిన బీ ఆర్ ఎస్ వీ నాయకులు...లేని పక్షంలో చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్నీ ముట్టడిస్తామని హెచ్చరించిన బీ ఆర్ ఎస్ వీ నాయకులు...

# వీధి కుక్క దాడి..

## బాలికకు తీవ్ర గాయాలు



వాస్తవం : దౌల్తాబాద్

వీధి కుక్క దాడిలో బాలిక తీవ్ర గాయాలను సంఘటన దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిన్నోళ్ళ దివ్యాన్ని ఇంటి వద్ద ఆడుకుంటుండగా వీధి కుక్క దాడి చేసింది. బాలిక ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. బాలిక అరుపులు విని కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించాలని సూచించారు.దీంతో బాలికను 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గ్రామంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

## క్రీస్తు సిలువ మరణం, మూడో రోజున తిరిగి లేవడం (పునరుత్థానం)




వాస్తవం : చర్ల

చర్ల మండలంలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో ఆదివారం తెల్లవారు జాము నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. లింగాపురం సిఎస్ఐ చర్చిలో పాస్టర్ ప్రేమ్ కుమార్, లింగాపురం రాక్ చర్చిలో రెవరెండ్ పాస్టర్ లంకా ప్రేమానందం, లింగాపురం పాడు చర్చి పాస్టర్ సంతోష్ సందేశాన్ని భక్తిశ్రద్ధలతో విశ్వాసులకు అందించారు. క్రైస్తవులు, చిన్నారులు క్యాండిల్స్‌ను వెలుగిస్తూ ఆదివారం తెల్లవారుజామున ప్రధాన రోడ్డు మీదుగా యేసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ క్రైస్తవ మందిరానికి చేరుకున్నారు. దేవుని వాఖ్యాలు వినిపించారు. క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోధించారు. మండలంలోని అన్ని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో మత పెద్దలు ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును అనుభవించి, మూడవ దినము ఆదివారంన పునరుత్థానము అయ్యారని చెప్పారు. ఆయన తన రక్తములతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారని అన్నారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసము కలిగిన వారికిఆయన అనుగ్రహం ఎల్లవే ళలా ఉంటుందన్నారు. ప్రభువు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు విశ్వాసులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 38 మందికి ఉచిత నేత్ర వైద్యం




## నిరుపేదల పెన్నిధి చెన్నూర్ లయన్స్ క్లబ్

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఈ రోజు చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ చేసుకుని తిరిగి చెన్నూర్ కి వచ్చిన వారికి పండ్ల పంపిణీ నిరుపేదలకు కంటిచూపులు ప్రసాదిస్తున్న చెన్నూరు లయన్స్ క్లబ్ డాక్టర్ భాస్కర్ మదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారం తో చెన్నూర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జాడి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర శిబిరంలో 70మంది హాజరుకాగా,వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేయడం జరిగింది., కంటి చూపుతో బాధపడుతున్న అర్హతగలఅ40 మందిని గుర్తించి వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి దవాఖానకు తరలించగా 38మందికి శనివారం రోజున ఆపరేషన్ చేయడం జరుగుతుంది. ఈ రోజు కరీంనగర్ నుండి చెన్నూరుకి వచ్చిన వారికి పండ్ల పంపిణీ చేసి తగు జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జాడి తిరుపతి, కార్యదర్శి లయన్ సౌదం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్,లయన్ కప్ప ప్రతాప్ సింగ్,రావుల మధుకర్, మోర్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారూ

# కొత్త రేషన్ షాప్‌ను ఎస్సీలకు కేటాయించాలి

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఇటీవల ఖాళీ అయిన ఒకటవ నెంబర్ రేషన్ షాప్ కు ఇటీవల పౌరసరఫరాల శాఖ ద్వారా ఓపెన్ కేటగిరి నోటిఫికేషన్ విడుదలైంది. దీనికి సంబందించిన దరఖాస్తులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో స్వీకరించారు. ఖాళీ అయిన రేషన్ షాప్ ను ఎస్సి సామాజిక వర్గానికి కేటాయించాలని ఎమ్మార్పి ఎస్ నాయకులు నీర్మాల బాలకృష్ణ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో ఎస్సిల జనాభా నలభై శాతం కన్నా ఎక్కువ ఉందన్నారు. అలాంటి మాకు ఒక్కటంటే ఒక్క రేషన్ షాప్ కూడా లేదన్నారు.ఓపెన్ కేటగిరిలో ఎస్సిలు కూడా అర్హతను బట్టి దరఖాస్తు చేసుకోవచ్చని,దరఖాస్తు చేసుకున్న వారిలో ఎలాంటి పైరవిలకు తావ్వకుండా అర్హతనుబట్టి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కోరారు.



# అసలే పేదరికం..ఆపై ఆర్థిక భారమా..సారు

**విద్యా హక్కు చట్టాన్ని, దేశ భవిష్యత్తును కోర్టు బోన్ కు ఎక్కించింది ఎవరు సార్**

**ప్రభుత్వం ఇచ్చే ఉచితాలు మాకొద్దు బాబోయ్.. విద్యార్థుల మనోవేదన**

**మా బతుకులు మార్చే.. విద్యను, వైద్యాన్ని ఉచితంగా ఇస్తే చాలంటున్న పేద విద్యార్థులు**



వాస్తవం : మందమర్రి

నేటి విద్యార్థులే.. రేపటి భావి భారత పౌరులు అనే కపట నినాదంతో..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పేద విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ పథకంపై రాష్ట్ర హైకోర్టు స్పందిస్తూ ..విద్యార్థులే కళాశాలలో చదివినందుకు ఫీజులు చెల్లించాలంటూ.. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు తీర్పు ఇవ్వడం , ఇటు ప్రత్యక్షంగా, పరోక్షంగా.. ఈ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే ఆలోచన చేస్తుందా, లేదా మరేదైనా కుట్రకు పునాది వేస్తున్నారనె భావిస్తున్నారు పేద ,మధ్యతరగతి విద్యార్దులు, విద్యా వ్యవస్థలో ప్రపంచంలో ఎక్కడ లేని పటిష్టమైన ,నూతన విద్య విధాన మార్పులు తీసుకొస్తామని చెప్పి,పేదవాన్ని విద్యకే దూరం చేయడానికి తెర లేపారేంటి సారు అంటూ.. ఆవేదన చెందుతున్నారు సామాన్య అభం ,శుభం తెలియని నిరుపేద విద్యార్థులు,పైసలుంటేనే చదవాలని, డబ్బులు లేకుంటే విద్యకు దూరంగా ఉండాలని చెప్పకనే చెప్తున్న వైనం.. కోర్టు తీర్పు విద్యార్థుల విద్యా హక్కు చట్టానికి భంగం కలిగించేదిగా ఉంది సుమా.. రాష్ట్రంలో పేద, అణగారిన వర్గాల విద్యార్థుల పై అదనపు ఆర్థిక భారం పెంచే విధంగా ఉంది.ప్రభుత్వం ప్రకటించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పై నమ్మకం ఉంచి, వేలాది మంది విద్యార్థులు నేడు ప్రైవేట్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న సందర్భంలో.. ప్రభుత్వం ఇవ్వవలసిన స్కాలర్షిప్లను జాప్యం చేయడం,సర్టిఫికెట్లు సరిగా లేవని కొందర్ని స్కాలర్షిప్లకు దూరం చేయడం ,నేడు విద్యార్థిలే కళాశాలకు ఫీజులు చెల్లించాల అనడం ఎంతవరకు సమంజసం,ఇది దేశంలో ఎక్కడైనా ఉంటుందా..?ఒకవైపు ఉచిత విద్య అందిస్తున్నామని చెప్పుకుంటూ..పేద విద్యార్థుల మెడ మీద ఆర్థిక భారం పెట్టి, దేకో తమాషా అన్నట్లుగా ఉంది ప్రభుత్వ విధానం, ప్రజలు అడగని ఉచితాలు ఇస్తూ..ఒక దేశం, ఒక సమాజం, బాగుపడాలన్న చెడిపోవాలన్నా, ఒక మనిషి ఉన్నత స్థానానికి చేరుకోవాలన్న, కావలసింది విద్య ఒక్కటే.. మనిషి ఆర్థికంగా స్థిరపడాలంటే.. విద్య అనేది ప్రధాన భూమిక పోషిస్తుంది.చదువుతో.. అధమ స్థానంలో ఉన్నవాడు, ఉత్తమ స్థానంలోకి వెళ్తాడు."ఎడ్యుకేషన్ ఇస్ ద వెఫన్, ఇట్ ఇస్ చేంజ్ ద లైఫ్"ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న ఉచిత స్కీములన్ని వెంటనే నిలిపివేయండి, అవి ప్రజలు అడిగిన స్కీములు కాదు, కేవలం రాష్ట్ర ప్రభుత్వం చేయవలసింది ఒక్కటే.. తెలంగాణ రాష్ట్రంలో పేదవాళ్లకు విద్యను , వైద్యాన్ని ఉచితంగా ఇవ్వండి చాలు, అది పేద వాళ్ళ జీవితాలను మార్చేసే ఒక గొప్ప ఆలోచన అంటున్నారు అపరమేధావులు, ఇప్పటికైనా..రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు, డబ్బులు చెల్లించి చదవలేక ,కేవలం ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్లపైనే ఆధారపడి లక్షలాదిమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీకి చెందిన నిరుపేద విద్యార్థులు, ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ల పథకం ద్వారా చదువులు కొనసాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా హైకోర్టు తీసుకున్న నిర్ణయం వల్ల లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమై.. రోడ్లమీద తిరిగే పరిస్థితి దాపురిస్తుందని, ఆ విద్యార్థులందరూ.. చదువు దూరమైందనే బాధతో సంఘవిద్రోహశక్తులుగా మారే అవకాశం ఉందని, అసలే పేదరికం ఆపై చదువుకు దూరంతో.. వీధి రౌడీలుగా ,గుండాలుగా, కూని కోర్లుగా, దొంగలుగా , దోపిడీధారులుగా, మత్తు పానీయాలకు అలవాటు పడి, ప్రభుత్వ అభివృద్ధి మనుగడకు కొరకరాని కొయ్యగా తయారవుతారేమో.. అనే ఆలోచన ఈ ప్రభుత్వ యంత్రాంగానికి ఎందుకు అర్థం కావడం లేదో అంటున్నారు ఉన్నత విద్యావంతులు ,మేధావులు, కోర్టు ఇచ్చిన ఈ తీర్పు వల్ల పేద విద్యార్థుల బతుకులు బజారున పడడం ఖాయం. దీనికి తోడు ప్రభుత్వ వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని రాజకీయ దురంధర్లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే..కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఫీజు బకాయిల పేరుతో పేద విద్యార్థుల పై ఒత్తిడి తెస్తూ.. చదువులు పూర్తయినప్పటికి కూడా విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు నిలిపివేస్తున్న ఘటనలు రాష్ట్రంలో ఇప్పటికే కోకొల్లలు, బయటపడనివి మరెన్నో . పేదవాన్ని విద్యకు దూరం చేస్తే దారుణ పరిణామాలకు దారితీసిన ఉదాహరణలు గతంలో ఎన్నో ఉన్నాయని చరిత్ర చెబుతున్న సత్యం.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పేద విద్యార్థుల విషయంపై సున్నితంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా చూసి, రాష్ట్ర హైకోర్టు తీర్పును పునఃసమీక్షించి నిరుపేద విద్యార్థులకు అందించే ఫీజులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వేములవాడ రాజన్న గుడికి రూ.50 వేలు విరాళం



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం సిద్దిపేట్‌కు చెందిన భక్తుడు  ఆకుల నితేందర్ ఆదివారం రూ.50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి జి శ్రావణ్ కుమార్ కి అందజేశారు. అనంతరం భక్తుడు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు భక్తుడికి ఆశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, అకౌంట్స్ సలహా దారులు ఆగమ రావు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు మృతి



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు అయ్యోరూ పల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు 2 పాడి గేదెలు  మృతి చెందాయి. గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు ఉల్లెందు రఘుపతికి చెందిన పాడి గేదెలు మృతి చెందయి.వాటి.విలువ దాదాపు రూ.  150000 వరకు ఉంటుందని తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన టి జి ఎన్ పి డి ఎల్ సి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్



వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని  టి జి ఎన్ పి డి సిఎల్  చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వరుణ్ రెడ్డి కి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి జి శ్రావణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.

# అకాల వర్షం రైతు బాధితులను ఆదుకుంటాం

## పంట క్షేత్రాలను పరిశీలించిన ఆది శ్రీనివాస్





వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మరిమడ్ల  గ్రామంలో అకాల వర్షాల వలన నష్టపోయిన పంట పొలాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వ్యవసాయ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస మాట్లాడుతూ... రైతులు అధైర్య పడవద్దని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.శనివారం రాత్రి కురిసిన వర్షాల వల్ల 200 పై చిలుకు ఎకరాలు ఎకరాలు నష్టపోయినట్లు ప్రాథమిక అంచనాకు అధికారులు వచ్చారు. రైతుల చేతికి వచ్చిన పంట నష్టపోవడం చాలా బాధాకరమని,నష్టపోయిన పంటల వివరాలు వాటి అంచనాలను ప్రభుత్వానికి అందజేస్తామని వెల్లడించారు.గతంలో నష్టపోతే పరిహారం ఇచ్చే వారు కాదని,ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్ష నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వాస్తవం : కోనరావుపేట

భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాకిరణం డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్  జయంతిని  ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం మహనీయునికి జయంతి వేడుకలు ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్  జిల్లా అధ్యక్షులు ఎలగందుల బిక్షపతి, బిఎస్పీ జిల్లా నాయకులు దొబ్బల నరేశ్ లు మాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం అచంచల సంకల్పంతో, దళితులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచే స్ఫూర్తిదాయక గాథ, ఆయన ప్రతిష్ఠించిన న్యాయం, సమానత్వం, సేవ అనే మహోన్నత విలువలు నేటికీ మన పథాన్ని ప్రకాశింపజేస్తున్నాయని, ఆయన ఆశయాల సాధనలో సమాన హక్కులు, సామాజిక న్యాయం పరిపుష్టి చెందేలా మనమందరం ఐక్యంగా, సంకల్పబద్ధంగా ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొబ్బల నరేశ్, మల్యాల స్వామి, మల్యాల ఆనందం, ఓద్యారపు శంకర్, కొమ్ము రాజశేఖర్ , బొల్లె బాబు, ధైదల రాజయ్య అక్కనపెల్లి సురేష్,బెజగం ముత్యం రాజు ,బొల్లె దేవయ్య , గంగారాం  లింగంపల్లి ప్రసాద్ ,లింగంపల్లి మల్లయ్య,మల్యాల లింబాద్రి ,మల్యాల బాబు, మల్యాల రామయ్య, లచ్చయ్య, బొల్లె రాజయ్య, పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాటం**

**దేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా అజరామర సేవలు**

**ఆదర్శాలు అనుసరించడమే నిజమైన నివాళి**

**బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ తూప్రాన్ రోడ్డు చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము ఉమేష్ యాదవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని కోట్లాది బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అవిరామంగా పోరాడిన ఆ మహానేత చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర అజరామరమని భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా బడుగు వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజంలో సమానత్వం సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఆయన ఆదర్శాలను జీవితంలో అనుసరించడమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయని యాదగిరి, టౌన్ ప్రెసిడెంట్ రాజు, పట్టణ కార్యదర్శి నక్క రాములు గౌడ్, బీసీ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు,తో కలిసి పాల్గొన్నారు.బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,ఉన్నత జిల్లా అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని,29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా,1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు.1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవ



త్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అదనపు కలెక్టర్ కోనియాడారు.చిన్న తనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని,అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రి గా పని చేశారని తెలిపారు.స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళు జీవితాన్ని గడిపారని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని,అతి చిన్న వారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని,రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా,సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,రాజకీయ రంగంలో,సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు.చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని,30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు.1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు.మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని,అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు.రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు.జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని,కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని,వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.రవీందర్,వివిధ ఎస్సీ సంఘాల నాయకులు,ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల్లో సీఎం ఫోటో ఉండాల్సిందే

**సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూశీకుంట అక్షారెడ్డి**
**అదే లక్ష్యంతో క్యాంప్ ఆఫీసులో**
**రేవంత్ రెడ్డి ఫోటో బిగించాం**
**క్యాంపు కార్యాలయం కేసిఆర్ సొంత ఆస్తి కాదు**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో ఉండాలనేది ప్రభుత్వ జీవోలు చెప్తుండగా, అదే లక్ష్యంతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో బిగించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయం కేసిఆర్ సొంత ఆస్తి కాదని, ప్రభుత్వ నిధులతోనే ఆ భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయాన్ని బిఆర్ఎస్ భవన్ గా, సొంత ఆస్తి లాగా, వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నట్లు ఆరోపించారు. శాంతియుతంగా, గొడవలకు అవకాశం లేకుండా, గాందేయ మార్గంలో రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే కెసిఆర్ చిత్రపటానికి ఎలాంటి నష్టం చేయకుండా, ఆయన ఫోటోకు ఎదురుగా సీఎం ఫోటో బిగించినట్లు పేర్కొన్నారు. కాగా ప్రజా పాలనలో భాగంగా 5వ వార్డులో కేసీఆర్



ఫోటో లేదని సీఎం ఫ్లెక్సీని అధికారుల సమక్షంలోనే మున్సిపల్ చైర్మన్ తొలగించగా, దానిని దృష్టిలో పెట్టుకొని తాము రేవంత్ రెడ్డి పెట్టినట్లు చెప్పారు. అయితే బిఆర్ఎస్ నేతలు ప్రోటోకాల్ అంశాన్ని తెరపైకి తెచ్చినందున తాము స్పందించాల్సి వచ్చిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని, సమస్యలు పరిష్కరించని, ప్రభుత్వ సొమ్ము వేతనంగా పొందుతున్న ఎమ్మెల్యే కేసీఆర్ ను తొలగించాలని కోరుతూ సిద్దిపేట నుండి గవర్నర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసి వినతి పత్రం అందజేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. క్యాంపు వద్ద తాము ఎలాంటి దాడులు, దౌర్జన్యం, ధ్వంసం చేయలేదని, అది తమ అభిమతం కూడా కాదని తెలిపారు. కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తుండగా, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. క్యాంపు ఆఫీసు నిర్మించి ఏడేండ్లు దాటుతున్నప్పటికీ కెసిఆర్ అడుగు పెట్టిన దాఖలాలు లేవని, ఆయన ఇప్పటికైనా తన ఆఫీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో వెళ్లినట్లు తెలిపారు. గతంలో సైతం ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి వినతి పత్రం అందించే ప్రయత్నం చేయగా, కెసిఆర్ అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. ఆయన గజ్వేల్ అభివృద్ధి కోసం క్యాంపు కార్యాలయానికి వస్తే సహకరించడానికి సిద్ధంగా ఉండగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మాజీ ముఖ్యమంత్రిగా కెసిఆర్ కు తప్పకుండా గౌరవిస్తామని ఆంక్షా రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు,కౌన్సిలర్లు,నేతలు నర్సింహారెడ్డి లక్ష్మీ శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్,సారిక శ్రీనివాస్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి, సమీర్ అస్గర్, కొడకండ్ల బాలు అజీమ్ పాల్గొన్నారు.

# ముగిసిన బిజెపి ప్రశిక్షణ కార్యక్రమాలు

వాస్తవం : మోత్కూర్

సైద్ధాంతిక సిద్ధాంతం కలిగిన పార్టీలే ప్రజలు ఆదరిస్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు ఆదివారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం బూతు స్థాయి నుండి బలోపేతం చేసినప్పుడే పార్టీ అధికారంలోకి రాగలరని అన్నారు అవినీతికి వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటం వలనే భారత దేశంలో బిజెపి అతిపెద్ద పార్టీగా ఆవరించి అధికారంలోకి వచ్చిందని అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణలో కచ్చితంగా బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేసినప్పుడే అధికారంలోకి వస్తుందని అన్నారు కేంద్ర ప్రభు



త్వం నిర్వహిస్తున్న జనగణన సర్వేలో SIR ప్రతిష్టంగా అయ్యేటట్టు బి ఎల్ ఓ లకు సహకరించాలని కోరారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అమలు అయ్యేటట్టు చూడాలని అన్నారు బిజెపి మోత్కూరు పట్టణ అధ్యక్షులు చాడా మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు ,ప్రశిక్షణ ప్రబారి గౌరుశ్రీనివాస్, మోత్కూరు రూరల్ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అడ్డగూడూరు అధ్యక్షులు నానుబోతు సైదులు జిల్లా నాయకులు కోనతం నాగార్జున రెడ్డి ,భయాన్ని చంద్రశేఖర్, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య,కూరాకుల వెంకటేశ్వరరావు, సజ్జనం మనోహర్ ,చేకూరి మల్లేశం జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ యేశపోయిన రమణ, మధు సోమేశ్వరి శ్రీను, వనం రేణుక అంజయ్య, ఎడ్ల రాము రమాదేవి, దొంతర బోయిన ధనలక్ష్మి సత్యనారాయణ, గొడుగు కవిత చంద్రమౌళి, మోత్కూరు బ్రహ్మాచారి, గుంటి సతీష్, బిమిడి తిరుమల్ రెడ్డి, మల్లేశం, వెంకటేశం,బండ నరసింహ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని దూషించిన ప్రతాప్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

## మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి

### సీఎం చిత్రపటాన్ని తొలగిస్తూ వైరల్ చేసిన ప్రతాప్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డి నుండి లబ్ధి పొందిన వంటేరు గతాన్ని మరవడం సిగ్గుచేటు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ వైరల్ చేసిన వంటేరు ప్రతాప్ రెడ్డిపై వెంటనే కేసు నమోదు చేయాలి, సీఎం పట్ల అగౌరవంగా మాట్లాడడంతో పాటు ఆయన చిత్రపటాన్ని అగౌరవపరుస్తూ విసిరే ప్రయత్నం చేశారు అని గజ్వే మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి నేతృత్వంలోని కాంగ్రెస్ నేతలు ఈ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రస్తుతం ఆయనను దూషించడం తిన్నింటి వాసాలు లెక్కించడమే అవుతుంది. గతంలో కాంగ్రెస్‌లో చేరిన ప్రతాప్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కిన విషయాన్ని ఆయన మర్చిపోయారు. ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా కేసీఆర్, హరీష్ రావులను తిట్టిన తిట్టు తిట్టకుండా దూషించిన ప్రతాప్ రెడ్డి ఇప్పుడు వారి చంకనే చేరి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. మూడుసార్లు ఓటమి చెందిన ప్రతాప్ రెడ్డి రూ. కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో చెప్పాలి. మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు తుంకుంట అక్షారెడ్డి లక్ష్యంగా విమర్శలు చేస్తున్న ఆయన అవినీతి, అక్రమాలను త్వరలోనే బహిర్గతం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభియాన్ చైర్మన్ నర్సింహా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ షరీఫ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, సంతోష్ రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డాక్టర్ వహీద్, సమీర్, అస్గర్, కరుణాకర్ రెడ్డి, మహేష్, కోడకండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో గూండా రాజకీయాలు



వాస్తవం : మనోహరాబాద్

ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ నాయకులు గూండా రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇమాంపురం శేఖర్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తూ రాజకీయ గుండాల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గజ్వేల్ అభివృద్ధి పథంలో ఎంతో ముందుకు వెళ్లిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు చేయడం మానేసి, కబ్జాలు, మట్టి మాఫియా, సెటిల్మెంట్లు ఎక్కువయ్యాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా రౌడీ రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూల అర్జున్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజు, బాబు, రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



వాస్తవం : దౌల్తాబాద్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ సహకారంతో నిర్వహించనున్న "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర మెగా జాబ్ మేళా"ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో జాబ్ మేళాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ విధానం, అందుబాటులో ఉన్న ఖాళీల వివరాలను వివరిస్తూ, నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. మండలానికి చెందిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శేషం రాజు, రాజా గౌడ్, సాయి చరణ్, నవీన్, ప్రసన్న లక్ష్మీ, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం దేశ మాజీ ఉప ప్రధాని, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను చందుర్తి మాజీ ఎంపీపీ, రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, దళితులు, కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సామాజికంగా వె నుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి అపారమని పేర్కొన్నారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆద ర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అంబేద్కర్ యువ డివిజన్ అధ్యక్షులు దుమ్ము ఆనంద్, రామన్నపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాసూజీ వేణు, చందుర్తి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నేరెళ్ల రాజేందర్, గొల్లపల్లి హరిబాబు, నలుమాసు రవీందర్ రెడ్డి, మహమ్మద్ ఇస్మాయిల్, గుడిసె రమేష్, లచ్చిరెడ్డి, గుడిసె నర్సయ్య, లింగంపల్లి అంజయ్య, లక్కర్సు మహేష్, లక్కర్సు రాజేశం, పాల్గొన్నారు.

# ముగిసిన బిజెపి ప్రశిక్షణ కార్యక్రమాలు



సైద్ధాంతిక సిద్ధాంతం కలిగిన పార్టీలే ప్రజలు ఆదరిస్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు ఆదివారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం బూతు స్థాయి నుండి బలోపేతం చేసినప్పుడే పార్టీ అధికారంలోకి రాగలరని అన్నారు అవినీతికి వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటం వలనే భారత దేశంలో బిజెపి అతిపెద్ద పార్టీగా ఆవరించి అధికారంలోకి వచ్చిందని అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణలో కచ్చితంగా బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసినప్పుడే అధికారంలోకి వస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన సర్వేలో ాх= ప్రతిష్టంగా అయ్యేటట్టు బి ఎల్ ఓ లకు సహకరించాలని కోరారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అమలు అయ్యేటట్టు చూడాలని అన్నారు బిజెపి మోత్కూరు పట్టణ అధ్యక్షులు చాడా మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు ,ప్రశిక్షణ ప్రబారి గౌరుశ్రీనివాస్, మోత్కూరు రూరల్ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అడ్డగూడూరు అధ్యక్షులు నానుబోతు సైదులు జిల్లా నాయకులు కోనతం నాగార్జున రెడ్డి ,భయాన్ని చంద్రశేఖర్, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య,కూరాకుల వెంకటేశ్వరరావు, సజ్జనం మనోహర్ ,చేకూరి మల్లేశం జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ యేశపోయిన రమణ, మధు సోమేశ్వరి శ్రీను, వనం రేణుక అంజయ్య, ఎడ్ల రాము రమాదేవి, దొంతర బోయిన ధనలక్ష్మి సత్యనారాయణ, గౌడుగు కవిత చంద్రమౌళి, మోత్కూరు బ్రహ్మచారి, గుంటి సతీష్, బిమిడి తిరుమల్ రెడ్డి, మల్లేశం, వెంకటేశం,బండ నరసింహ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....మహనీయుడు, స్వా తంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్తైన బాబు జగ్జీ వన్ రామ్ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్ల మెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు సేవలందించార ని తెలిపారు.వివిధ కీలక మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా కూడా దేశానికి సేవలందించారని పే ర్కొన్నారు.వ్యవసాయ మంత్రిగా పనిచేసిన సమయంలో హరి త విప్లవం విజయవంతం కావడానికి కీలక పాత్ర పోషించి, దేశాన్ని ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర వహించారన్నారు.అలాగే భారత సేనకు మంత్రి



గా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ రక్షణలో ధైర్యసాహసాలు ప్రద ర్శించారని,ఆయన సేవలు యావత్ భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు యాదగిరి, సురేష్, రమేష్, ఆర్ఎస్ఐ సాయి కిర ణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్



## రిమాండ్‌కి తరలింపు

## వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణ పరిధిలో హత్య కేసులో ముఖ్య నింది తుడైన కొండపల్లి బుచ్చయ్య ను ఆదివారం పోలీసులు అదు పులోకి తీసుకున్నారు.కేసు వివరాలలోకి వెళితే, 2011 సం వత్సరంలో వేములవాడ లో కొండపల్లి జమున ను ఆమె భ ర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనకు సంబంధించి కేసు నమోదైంది.అనంతరం విచార ణ పూర్తై నిందితుడికి శిక్ష విధించబడినప్పటికీ, కొండపల్లి బుచ్చయ్య చాలా సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతు న్నాడు.ఈ నేపథ్యంలో గౌరవ న్యాయస్థానం అతనిపై నాన్- బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, పోలీసుల ప్రత్యేక చ ర్యల ఫలితంగా ఆదివారం టౌన్ ఎస్ఐ రామ్మోహన్, కాని స్టేబుళ్లు గోపాల్ మరియు ఇమ్రాన్ లు కలిసి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు.అనంతరం అతనిని కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం రిమాండ్‌కు తరలించిందని వేములవాడ టౌన్ సిఐ వీర ప్రసాద్ ప్రకటించారు.ఈ సం దర్భంగా వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్ఐ, సిబ్బందిని అభినం దించారు.

# కళ్ళకల్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ రామస్వామి

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ క ళ్ళకల్ గ్రామంలో భారత తొలి ఉప ప్రధాని,స్వాతంత్ర సమ రయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ రామస్వామి ఆధ్వర్యంలో ఆదివారం సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు పాలకవర్గ సభ్యులు,నాయకులు,గ్రామస్తులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా లకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ని,పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా వారందరూ స్మరించుకు



న్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,అరుంధతి బం ధు సేవ మండలి అధ్యక్షుడు కర్రె కుమార్,నాయకులు మహే ష్,బాబు,మధు,గ్రామస్తులు,నాయకులు పాల్గొన్నారు..

# ఆర్ టి ఎస్ బి థర్మల్ పవర్ ఆవరణలో బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించిన సూపర్డెంట్ ఇంజనీరింగ్ దాసరి శంకరయ్య

వాస్తవం : రామగుండం రూరల్

దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు,వివక్ష వ్యతిరేక పోరాటంలో అంబేద్కర్ కు సరి సమానుడు బాబు జగజీవన్ రావ్-ఎస్సీ, ఎస్టీ యూనియన్ సెక్రెటరీ జాగటి క్రాంతి కుమా ర్...పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం ప ట్టణం బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి పురస్కరిం చుకొని ఆర్ టి ఎస్ బి థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో బా బు జగజీవన్ రావ్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరి గింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్డెం ట్ ఇంజనీరింగ్ ఎస్సీ దాసరి శంకరయ్యమాట్లాడుతూబాబూ జగ్జీవన్ రామ్ ది ఐదు దశాబ్దాల రాజకీయ జీవితం మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రి ఎన్నికల్లో ఓటమి ఎరుగని ధీరుడు, దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు వివక్ష వ్యతిరేక పోరాటంలో అంబేద్కర్ కు సరి సమానుడు ఆయనే బాబూ జగ్జీవన్ రామ్. బాబూజీగా అందరూ పిలుచుకునే జగ్జీ వన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చాంద్వాలో జ న్మించారు. స్కూలు స్థాయిలోనే దళితుగా వివక్షను ఎదుర్కొ న్నారు. దీంతో ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని దళితుల హక్కుల కోసమే అంకితం చేశారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాడారు. పార్లమెంటరీ సెక్రెటరీ స్థాయి నుంచి దేశ ఉప ప్రధాని వరకు అనేక పదవులు నిర్వహించా రు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రివర్గంలో కొనసా గారు. అణగారిన కులాలకు ఓటు హక్కు కోసం, కనీస వేత న చట్టం అమలు కోసం ఆయన కృషి చేశారు. విద్యార్థి దశనుంచే గాంధీజీ అహింసా మార్గాన్ని ఫాలో అయ్యారు. జగ్జీవన్ రామ్ 1930లోసత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. 27 ఏళ్ల వయసులోనే 1935 లో బీహార్ శాసనమండలి స



భ్యుడిగా పొలిటికల్ కెరీర్ ను ప్రారంభించారు. స్వాతంత్ర్యాని కి ముందు ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వంలోయంగెస్ట్ మినిస్టర్ గా ఉన్నారు. తర్వాత తొలి కెబినెట్ లో లేబర్ మినిస్టర్ గా పనిచేశారు. 1947లో జెనీవాలోఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనై జేషన్ నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. 1971లో భారత్-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఉన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్ల వం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ కు, ఇందిరాగాంధీకి విధేయుడిగా ఉన్నారు. జగ్జీవన్ రామ్. ఎమ ర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీన కి సపోర్ట్ చేశారు. 1977 లో కాంగ్రెస్ ను విడిచిపెట్టి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీని స్థాపించారు. తర్వాత దాన్ని జనతా పార్టీలో విలీనం చేశారు. 1977 నుంచి 79 వరకు మొరార్జీ దేశాయ్ హయాంలో ఉప ప్రధానిగా పనిచేశారు. తొలి దళిత ఉప ప్రధానిగా రికార్డు సృష్టించారు. 1936 నుంచి 1986 వరకు పార్లమెంట్ సభ్యు డిగా కొనసాగి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశారు. 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేయడం కూడా ఒక రికార్డే. ఎన్ని పదవులు అలంకరించిన ప్రధాని పీఠాన్ని ఎక్కాలన్న ఆయన కలకలగానే మిగిలిపోయింది. చేతికి అందినంత దగ్గరకు వచ్చి అంతలోనే పీఎం పోస్టు దూరమైంది. 1979లోలోక్ సభలో అవిశ్వాస తీర్మానంతో ప్రధాని పదవి నుంచి మొరార్జీ దేశాయ్ బలవంతంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఆ సమయం లో ఉప ప్రధానిగా ఉన్న జగ్జీవన్ రామ్.. ప్రధాని అవుతారని అందరూ భావించారు. అయితే కొన్ని కారణాలతో చరణ్ సింగ్ ప్రైమ్ మినిస్టర్ అయ్యారు. జనతాపార్టీకి పార్లమెంటరీ పార్టీ నేతగానే జగ్జీవన్ రామ్ మిగిలిపోయారు. 78 ఏళ్ల వ యసులో 1986 జులై 6న జగ్జీవన్ చనిపోయారు. 50 ఏ ళ్లకు పైగా రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడుగా పేరున్న ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం. నిర్ణ యాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధా వితనం వంటి లక్షణాలే జగ్జీవన్ రామ్ ను విలక్షణ నాయకు డ్ని చేశాయి. ప్రత్యర్థులతో సైతం ఆకట్టుకోగల రాజనీతజ్ఞత, తర్కం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం. దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడు గా చరిత్రలో నిలిచిపోయారని సూపర్డెంట్ ఇంజనీరింగ్ ఎస్సీ దాసరి శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీరింగ్ ఎస్సీ దాసరి శంకరయ్య, ఎస్సీ, ఎస్టీ సంఘాల యూనియన్ సెక్రెటరీ జాగటి క్రాంతి కుమార్, థర్మల్ పవర్ ప్లాంట్ కార్మికులు అధికారులు ,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

## సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని వక్తల పిలుపు



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో హిందూ చైతన్య కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా సంకటహర చతుర్థి వినాయక యజ్ఞం (హోమం)ను వేద మంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య వక్త తెలంగాణ రాష్ట్ర ఆర్ఎస్ఎస్ గ్రామ ప్రాంత వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... సంఘం రాజకీయాలకు అతీతంగా హిందువుల సమగ్ర అభివృద్ధి, ప్రజాహితం, దేశ సేవ కోసం కృషి చేస్తుందని తెలిపారు. హిందుత్వం అనేది కేవలం మతం కాదని, అది ఒక జీవన విధానం అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రతి హిందువు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి పూజ్య స్వామి పిఠాపురం శక్తి పీఠాధిపతి పూజ్య స్వామి శ్రీ శ్రీ శ్రీ పొక్కులూరి శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ... మనమంతా ఒకటే హిందూ సమాజానికి చెందిన వారమని, కుల భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సహనం, పరస్పర గౌరవం పెంపొందించుకోవడం అత్యంత అవసరమని అన్నారు. గ్రామ వికాస ప్రాంత ప్రముఖ్ సభాధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, హిందూ సమ్మేళనం ఉత్సవ సమితి అధ్యక్షులు చందు పట్ల నాగరాజు, మహిళా వక్త అడపా వీరా రాఘవ కుమారి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య తదితరులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. వారు హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, నాయకులు, మహిళలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి పూర్తి మద్దతు



## క్షేత్రస్థాయిలో పరిశీలించిన టిజి ఎన్ పి డి సి ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాని వరుణ్ రెడ్డి

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని టీజీ ఎన్ పి డి సిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా వరుణ్ రెడ్డి స్థానిక పవర్‌లూమ్ పరిశ్రమను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గాల పనితీరు, విద్యుత్ వినియోగ విధానం, ఉత్పత్తి ప్రక్రియలను స్వయంగా పరిశీలించిన సీఎండీ, పరిశ్రమలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరిజ్ఞాన వినియోగం ద్వారా విద్యుత్ ఆదా సాధించడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో చర్చించారు. తరువాత నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన వరుణ్ రెడ్డి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ముఖ్యంగా విద్యుత్ రాయితీలు, లో- ఓల్టేజ్ సమస్యలు నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై కార్మికులు తమ విన్నపాలను దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సీఎండీ, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేతన్నల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నామని ,పరిశ్రమలకు అవసరమైన నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం టిజి ఎన్ పి డి సిఎల్ బాధ్యతగాభావిస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. నేతన్నల జీవనోపాధి మెరుగుదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తాం

## ప్రభుత్వ విప్, వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు



వాస్తవం : సిరిసిల్ల

భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికులకు మద్దతుగా అనేక పోరాటాలు చేశారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని వివరించారు. బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి లోక్ సభ స్పీకర్ గా ఉన్నపుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బిల్లు ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఈ నెలలో మహనీయుల జయంతి వేడుకలు ఉన్నాయని, ఈ నెల 11న మహాత్మా జ్యోతి రావు పూలే, 14 న భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఉన్నాయని తెలిపారు. ఏడాది సమయంలోపే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11న మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. సిరిసిల్ల, వేములవాడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహనీయులు సేవలు గుర్తు చేస్తూ వారు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఇన్‌చార్జ్ ఈవో బాధ్యతలు స్వీకారం



వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి 13 రోజుల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో శ్రీ అంజనా రెడ్డి ఇన్‌చార్జ్ ఈవోగా నియమిస్తూ ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆలయానికి చేరుకున్న అనంతరం, అంజనా రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు , వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రావణ్ కుమార్ శేషవస్త్రం, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈవో చాంబర్‌లో అంజనా రెడ్డి ఇన్‌చార్జ్ ఈవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

# సెస్ పదం పోతుందా?

### ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేయాలంటూ పిటిషన్



వాస్తవం: సిరిసిల్ల

సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ సెస్‌అనే పదం కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. అవినీతి లో పూర్తిగా కూరికొని పోయిందని పలు స్వచ్ఛంద సంస్థలు న్యాయ స్థానాలను ఆశ్రయించడం వలన టేక్ ఓవర్ టిజి ఎన్ పి డిసియల్ ఎండి వరుణ్ రెడ్డి పూర్తిగా ఆధీనంలో తీసుకోవడం జరిగింది. ప్రజలకు నిజమైన ప్రేమ సెస్ అనే పదం పై లేదా? ఉంటే అస్థిత్వ పోరాటం ఏది అని చర్చిస్తున్నారు.

# ప్రకృతి కన్నెర్ర...వడగండ్ల వాన నేలపాలైన అన్నదాత ఆశలు

## కన్నీరుమున్నేరవుతున్న మరిమడ్ల రైతన్నలు

వాస్తవం : కోనరావుపేట



ప్రకృతి కన్నెర్ర చేసింది.వ్యవసాయంమే జీవనాధారంగా బతుకుతున్న రైతులు కష్టపడి పండించిన పంట చేతికి అందించే సమయంలో వడగళ్ల వర్షం కురిపించడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. బాధిత రైతులు కన్నీరుమున్నీరు. అవుతున్నారు.కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఒక్కసారిగా విరుచుకుపడిన అకాల వర్షం, భీకర వడగండ్ల వాన గ్రామంలోని రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బ తీసింది. చేతికొచ్చిన పంట కళ్లముందే రాలిపోతుంటే, ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరుమున్నేరవుతున్నారు. గ్రామంలోని సగ్గుపట్ల వసంత, అక్కెనపెల్లి రమేష్, కుమ్మరి అదిబాబు, రాజా మల్లేశం, కుమ్మరి దిలీప్, కుమ్మరి రాజు, బైరి మల్లేశం, పెద్ద మొండయ్య, అక్కెనపెల్లి మైసయ్య , అక్కెనపెల్లి చంద్రయ్య, బోల్లం శ్రీనివాస్, గోవర్ధన్, తదితర రైతులతో పాటు దాదాపు 90 శాతం మంది రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అప్పులు తెచ్చి, ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట నేడు రాళ్ల వాన ధాటికి నేలమట్టమైంది. బిడ్డల పెళ్లిళ్లు కావాలన్నా, అప్పులు తీరాలన్నా ఈ పంటే మాకు ఆధారం. ఇప్పుడు ఆ దేవుడు మమ్మల్ని రోడ్డున పడేశాడు అంటూ రైతులు ఏడుస్తున్న తీరు చూస్తుంటే అటుగా వెళ్లే బాటసారుల కళ్లు సైతం చెమ్మగిల్లుతున్నాయి. గింజ గింజకూ ప్రాణం పోసి పెంచిన పంట, రాళ్ల వాన రూపంలో వచ్చిన మృత్యువుకు బలైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, కన్నీరు పెడుతున్న తమను ఆదుకోవాలని మరిమడ్ల గ్రామ రైతులు వేడుకుంటున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి వేడుకలు



వాస్తవం : మాడుగులపల్లి

మాడుగులపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఆర్రూరి నరేష్ డాక్టర్ జగ్జీవన్ రావు 119వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వంటి మహానీయుల ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాశీం, వార్డు మెంబర్ రవి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 317 జి.ఓ బాధితుల శాంతి నిరసన ర్యాలీ

వాస్తవం : హుస్నాబాద్



హుస్నాబాద్ పట్టణంలో జీవో 317 బాధితులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆదివారం నలుపు రంగు మాస్కులు ధరించి మౌన శాంతి నిరసన ర్యాలీ నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి అక్కన్నపేట చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకుని వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.... జీవో 317 అమలుతో స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా సీనియార్టీ ఆధారంగా బదిలీలు జరిగాయని, దీని వల్ల అనేక మంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హామీల్లో భాగంగా ప్రభుత్వం 48 గంటల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు జీవో 190 ద్వారా తాత్కాలిక డిప్యూటేషన్ల కోసం ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ ఉత్తర్వులు జారీ కాలేదని అన్నారు. శాసనసభలో సమస్య పరిష్కారమైందని చెప్పడం వాస్తవానికి విరుద్ధమని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆరు పేజీల వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. నాలుగున్నర సంవత్సరాలుగా 317 జీవో తో ఇతర జిల్లాల్లో పోస్టింగులు ఇవ్వడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం గం.3 లకే లేచి ఇతర జిల్లాల్లోని దూరప్రాంతాలకు విధులకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి రావాల్సి వస్తుందన్నారు. నాలుగున్నర ఏళ్లుగా బంధువుల వివాహాది శుభకార్యాలకు కూడా వెళ్లడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమకు న్యాయం జరుగుతుందని గెలిపించుకున్నామని, కానీ ఇప్పటివరకు ఎన్నిసార్లు ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసిన తమ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తమ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "ప్రభుత్వ ఉద్యోగులు బదిలీల కోసం రావద్దు" అనే ఫ్లెక్సీని వెంటనే తొలగించాలి.జీవో 190 ప్రకారం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు తక్షణమే తాత్కాలిక డిప్యూటేషన్ ఉత్తర్వులు ఇవ్వాలి.జీవో 317 బాధితులందరికీ, ముఖ్యంగా స్పౌజ్ కేసులకు పరిష్కారం చూపాలని కోరుతూ ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు బూట్ల రాజమల్లయ్య, టి. వసంత, ఎండి సాజిద్ హుస్సేన్, ఎండి తాజ్ పాషా, బండి సారయ్య, బి. రాజవ్వ, గాజుల రమేష్, ఐల బాలకిషన్, వంగ రాజిరెడ్డి, జేబున్నిసా బేగం, వెల్దండి శోభ, జి .దత్తాద్రి, సిహెచ్, రాధిక ,వి. శ్రీనివాస్, బి. శ్రీలత, పబ్బ వంశీధర్, ఎండి. రాజ మహమ్మద్, ఎస్. అజయ్ కుమార్, కే .శ్రీనివాస్,బి. వినీత్, డి .పుష్పలత, బూర్ల శ్రీలత, ఈ. తిరుపతి, సుద్దాల జ్యోతి, వి. శ్రీనివాస్, సిహెచ్ .రాధిక, బి. శ్రీనివాస్ ,కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




వాస్తవం : జైపూర్

జైపూర్ మండల కేంద్రంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు దళితులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పండుగ రాజన్న,సీనియర్ నాయకులు అంబల్ల రవి, అరిగెల శ్రీనివాస్, శీలం వెంకటేష్,ఇరిగిరాల మల్లేష్,వార్డు సభ్యులు గడ్డల నవీన్ రాజు,సుందిల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి

వాస్తవం : బీర్కూర్

బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు అని అన్నారు.స్వాతంత్రం అనంతరం ఎన్నో మంత్రి పదవులు చేపట్టారన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం విశేష కృషి చేశారన్నారు. స్వతంత్రం తో పాటు దళిత హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని అన్నారు ఆయన దళిత వర్గాలకే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం అన్ని వర్గాలను ముందుకు తీసుకెళ్లాడు కావున ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానెవ్వ గంగోండ ఉపసర్పంచ్ హొట్కరి కృష్ణ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ పుల్లెనీ బాబురావు పర్సు గాంగొండ , దండు గంగాధర్, రాము, పర్సు రవి,బాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు మారుశెట్టి సాయిబాబా వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు దళిత సంఘాల నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ దాడి.. ప్రజాస్వామ్యానికి మచ్చ

పథకం ప్రకారమే దాడి.. అధికార పార్టీ ప్రోత్సాహం ఉందని ఆరోపణ

సీసీటీవీ ఫుటేజీతో నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

సహనాన్ని బలహీనతగా భావించవద్దని బీఆర్ఎస్ హెచ్చరిక

మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి దుర్మార్గం.. ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే అన్న స్థాయికి పరిస్థితులు తీసుకెళ్తే మేము ఊరుకోం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఈ నాయకులు మాట్లాడుతూ కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో లక్ష్యంగా చేసుకుని అద్దాలు పగల గొట్టడం ఫర్నిచర్ ధ్వంసం చేయడం పథకం ప్రకారమే జరి



గిందని ఆరోపించారు. ఇది సాధారణ ఘటన కాదని రాజకీయంగా భయపెట్టే ప్రయత్నమని అధికార పార్టీ ప్రోత్సాహంతోనే ఈ దాడి జరిగిందని తీవ్రంగా విమర్శించారు. 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణ సాధించిన మహానేత కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం కేవలం ఒక కార్యాలయంపై దాడి మాత్రమే కాదని తెలంగాణ ఆత్మగౌరవంపై జరిగిన దాడి అని మండిపడ్డారు. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ వంటి భారీ ప్రాజెక్టులు జిల్లా ఆసుపత్రి అప్‌గ్రేడ్ ఎడ్యుకేషన్ హబ్ ప్రతి గ్రామానికి రోడ్లు ప్రతి ఇంటికి మంచి నీళ్లు అందించిన మహానేత అని కొనియాడారు. కేసీఆర్ గజ్వేల్ ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని ఆయనను ఎన్ని దాడులు చేసినా ప్రజల నుండి వేరు చేయలేరని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎదుర్కోలేకపోతున్న కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో బీఆర్ఎస్ కు పెరుగుతున్న ఆదరణను చూసి భయంతో ఇలాంటి దాడులకు దిగుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు రైతుల రుణమాఫీ మహిళల పథకాలపై సమాధానం చెప్పలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. గజ్వేల్ అభివృద్ధిని ఓర్వలేక కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని కాలువల పనులు ప్రాజెక్టుల పనులు నిలిపివేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చేయలేని వారు దాడులు చేయడంలో మాత్రం ముందున్నారని మండిపడ్డారు. దాడి జరిగిన సమయంలో పోలీసులు సమీపంలోనే ఉన్నప్పటికీ అడ్డుకోలేకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని పోలీసుల నిష్క్రియాపర వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు వస్తున్నారని విశ్వాసంగా పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బీఆర్ఎస్ కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ కార్యకర్తల సహనాన్ని బలహీనతగా భావించవద్దని అన్నారు. చట్టాన్ని గౌరవిస్తున్నామని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన బిజెపి ప్రశిక్షణ కార్యక్రమాలు

వాస్తవం : మాడుగులపల్లి

మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల మహాభియాన్ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణం బూతు స్థాయి నుండే బలోపేతం చేయడం వల్ల పార్టీ అధికారంలోకి వస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో కచ్చితంగా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని దానికోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవన్ శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ బీజేవైఎం సాగర్ అసెంబ్లీ ఇన్చార్జి కడియం సైదులు మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమళ్ళ నాగరాజు మండల ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దాసరి యాదగిరి బూత్ అధ్యక్షులు రాచకొండ లింగమ్మ పోరెడ్డి భగవంతు రెడ్డి ఎర్రమాద సాయి రెడ్డి చిమట మహేష్ మండల నాయకులు పల్నాటి రామిరెడ్డి విద్యాసాగర్ రెడ్డి అలుగుబిల్లి శ్రీకాంత్ రెడ్డి వెంకట్ రెడ్డి పో రెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు తల్లిదండ్రులు బంక ఉప్పవ్వ -- రాజయ్యల జ్ఞాపకార్థంగా ఈ జలదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ మాట్లాడుతూ... గ్రామస్తులు, బాటసారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శ్రేయస్కరమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల, శ్రీమతి, కవితతో పాటు సభ్యులు ఎల్లవ్వ, మేడలమ్మ, స్వరూప, రేఖ, శ్రీను, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం తెలంగాణ శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు జయంతి ఉత్సవాలకు హాజరై బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ జయంతి ఉత్సవాలు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్, కో చైర్మన్ నందిగామ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి మంగళారం శ్రీనివాస్, కోశాధికారి పలుగు చెరువు మహేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమ సమాజ స్థాపనకు బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఇందుకు నిదర్శనంగా ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతిని సమతాదివస్ గా కూడా



జరుపుకుంటామని తెలిపారు. హరిజనుల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. 1952 లో జరిగిన మొదటి పార్లమెంటరీ ఎన్నికల నుండి 1986లో మరణించే వరకు పార్లమెంట్ సభ్యుని గా కొనసాగి రాజకీయ వ్యవస్థకు బాబూజీ ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుల సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోబాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలు



వాస్తవం : శేరిలింగంపల్లి

బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ లో వినాయక మండప వేదిక వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ భావితరాలకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేశవ్, సీతారాం, నరేందర్, యాదగిరి, గోపాల్, జ్ఞానేశ్వర్, భరత్, రాజు, వినోద్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీజేఐ శంకుస్థాపన

వాస్తవం : రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–2 భవన నిర్మాణా పనులకు ఆదివారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి విచ్చేశారు. అనంతరం హై కోర్టు భవన నమూనా ఫోటో ప్రదర్శనను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ ... రాజేంద్రనగర్ లో నిర్మితమవుతున్న తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని అన్నారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలకు నిలయంగా ఉంటుందన్నారు. శిక్షణా సౌకర్యాలు అన్నీ ఒకే ప్రాంగణంలో సమగ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ఇక్కడ తన సొంత నిబంధనల ప్రకారం తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. ఈ ఆడిటోరియంలో జిల్లా న్యాయవ్యవస్థ కోసం న్యాయ సదస్సు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని సూచించారు. పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని తెలిపారు. మూడు అంతస్తులలో రూపొందించిన సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా ఎంతో ముఖ్యమైనదని ఆయన తెలిపారు. సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదని అది న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది అని పేర్కొన్నారు. భద్రపరచబడిన అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పును బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వడం





చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సుస్థిరమైన మౌలిక సదుపాయాలను మొదటి నుంచే భవన డిజైన్‌లో రూపొందించడం అభినందనీయమన్నారు. తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం గౌరవించ దగ్గదని వ్యాఖ్యానించారు. కొత్త భవనం కోసం 100 ఎకరాలు కేటాయించడమే కాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ. 2,500 కోట్లకు పైగా మంజూరు చేసినందుకు ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 100 ఏళ్ల పాటు సేవలందించేలా రూపొందించబడిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేళ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన జరిగిన జోన్–× పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. జోన్–×× న్యాయస్థాన భవనం కూడా న్యాయసేవలు అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే న్యాయ దేవాలయంగా కొత్త హైకోర్టు నిలుస్తుందని అన్నారు. సామాన్య పౌరుడికి న్యాయం కోసం కోర్టు చివరి ఆశ్రయమని అన్నారు. అలాంటి పవిత్ర ప్రాంగణాన్ని నిర్మించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం చరిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు. రాబోయే వంద ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య పరస్పర గౌరవమే లక్ష్యంగా ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించారు. తెలంగాణలో ప్రజా ?ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయమని అన్నారు. ఇందులో భాగంగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జోన్–× పనులు శరవేగంగా సాగుతున్నాయని, నేడు శంకుస్థాపన చేసిన జోన్–×× నివాస సముదాయాలను కూడా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అత్యంత ఆధునిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సముదాయం దేశంలోనే ఆదర్శంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు. న్యాయవ్యవస్థ ఇచ్చే తీర్పులకే కాకుండా వారి అమూల్యమైన అభిప్రాయాలకు కూడా తమ ప్రభుత్వం అత్యున్నత విలువ ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ నగర కీర్తి కిరీటంలో మరో మణిహారంగా ఈ అద్భుత కట్టడం నిలుస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు న్యాయ విజ్ఞాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ప్రజలందరికీ త్వరితగతిన న్యాయం అందించే స్ఫూర్తిని బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తహసిల్దార్ బొమ్మ రాములు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా సమతా దివస్

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సమతా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ పార్టీ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ...బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర పోరాటంలో మరియు కేంద్ర మంత్రివర్గంలో కీలక పాత్ర పోషించి, దాదాపు పార్లమెంటు సభ్యుడుగా 32 సంవత్సరాలు కొనసాగి కేంద్ర మంత్రివర్గంలో రక్షణ మంత్రి, కార్మిక మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన, అనుభవం ఉన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత్ -- పాకిస్తాన్ యుద్ధం జరిగిన 1971–72 సంవత్సరం తర్వాత బంగ్లాదేశ్ ప్రత్యేక దేశం ఏర్పడడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, వ్యవసాయ రంగంలో, కార్మిక శాఖలో కీలకమైన చట్టాలు చేసి రైతులకు, కార్మికులకు



న్యాయం జరిగే విధంగా వివిధ చట్టాలు తీసుకుని రావడం జరిగిందన్నారు. ఆయన సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీని సమతా దివస్ గా గుర్తింపు ఇవ్వడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల చంద్రమౌళి, బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి సుధాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడిపె కొమురయ్య, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు



## మాజీ ఎంపీటీసీతోపాటు 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు చేరిక

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం భారీగా రాజకీయ చేరికలు జరిగాయి. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ వరద బాబు తోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని, కొత్త–పాత అనే తేడా లేకుండా అందరికీ ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. తిమ్మాపూర్ గ్రామంలో ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ వరద బాబు తోపాటు సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే జై సేవాలాల్ తండాలో రమేష్ ఆధ్వర్యంలో 40 మంది మహిళలు, పురుషులు పార్టీలో చేరగా, పదిర గ్రామంలో మూర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో మరో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఎల్లారెడ్డిపేటలో మైసమ్మ పండుగ ఘనంగా నిర్వహణ

## సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం మైసమ్మ పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ సంప్రదాయ పండుగలో భాగంగా రైతులు, గ్రామస్థులు మొక్కులు చెల్లిస్తూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతుతో ప్రత్యేక ఊరేగింపును నిర్వహించారు. బైండ్ల వారి సప్పులు, డప్పుల నాదంతో ఎల్లారెడ్డిపేట, కిషన్ దాస్ పేట వీధుల్లో భక్తులు ఊరేగింపుగా బయలుదేరారు. అనంతరం సముద్రాల లింగాపూర్ చెరువు కట్ట వద్దకు చేరుకుని మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వరకు కొనసాగిన ఈ వేడుకల్లో పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థిస్తూ భక్తులు మొక్కులు చెల్లించారు.



ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బంధార బాల్ రెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని పండుగను ఘనంగా నిర్వహించారు.




# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



వాస్తవం : మాడుగులపల్లి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా కుక్కడం గ్రామపంచాయతీ కార్యాలయంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని కోట్లాది బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అవిరామంగా పోరాడిన ఆ మహానేత చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర అజరామరమని భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా బడుగు వర్గాలకు గౌరవ ప్రదమైన స్థానం కల్పించిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యస్. కే మస్తాన్, కార్యదర్శి షాకీరా బేగం, వార్డ్ మెంబర్ బొంగరాల నరేష్, గ్రామ పెద్దలు, తదితరులు,పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



వాస్తవం : శంకరపట్నం

కొత్తగట్టు గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ కి చెందిన ధరంగుల మహేందర్, సంపంగి నగేష్ అను వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా రెండు టిప్పర్లలో మట్టి నీ రవాణా చేస్తుండగా పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

